# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

గురువారం | 2 | మే | 2024 పేజీలు: 10


## కేటీఆర్‌కు మేడే శుభాకాంక్షలు తెలిపిన ఢిల్లీ మాధవరెడ్డి



చౌటుప్పల్ మే 1( ప్రజా జ్యోతి ) బిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ భవన్‌లో మేడే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరైనారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్టియు అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబిఆర్టియు చౌటుప్పల్ మండల అధ్యక్షుడు యాట కృష్ణ,ఆటో యూనియన్ జిల్లా నాయకుడు జువ్వి శివ కుమార్, కళాకారుల యూనియన్ జిల్లా నాయకులు చేవెళ్లి నాగరాజ్, జువ్వి సాయి, పవన్,వెంకటేష్, రమేష్,సిహెచ్ రాజు, నరసింహ, కృష్ణ, వెంకట్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

### ఓటర్ స్లిప్పుల పంపిణీలో వేగం పెంచాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి వికాస్ రాజ్



సూర్యాపేట కలెక్టరేట్,మే 01 (ప్రజా జ్యోతి): ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహిం చేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి వికాస్ రాజ్ సూచించారు. బుధవారం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన అంశాలపై జిల్లా కలెక్టర్ల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మరో ఉన్నతాధికారులు లోకేష్ కుమార్,సర్ఫరాజ్ ఆహ్మద్ లతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలు సమర్ధ వంతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా ఓటర్ స్లిప్స్ పంపిణీలో వేగం పెంచాలని సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా చేపడుతున్నామని,ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్ నిర్వహించామని తెలిపారు. హోం ఓటింగ్ 692 మంది దరఖాస్తు చేసుకున్నారని అలాగే ఎన్నికల నిర్వహణ సిబ్బంది 10646 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ వి ఎం ఎస్ స్టాంగ్ రూమ్స్ లలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని

..మిగతా 2లో



# నల్లగొండ జిల్లా.. కాంగ్రెస్ ఖిల్లా అని నిరూపించాలి

### ఎంపీగా రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నలను భారీ మెజారిటీతో గెలిపించాలి

### రోడ్ షోలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, జానారెడ్డి

మిర్యాలగూడ, మే 01, ( ప్రజా జ్యోతి ): నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి ఎంపీ గా కుందూరు రఘువీర్ రెడ్డి, ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ స్థానం నుండి తీన్మార్ మల్లన్న ( చింతపండు నవీన్ )లను అత్యధిక మెజారిటీలతో గెలిపించి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఖిల్లా అని నిరూపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిలు అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. నల్లగొండ ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. గత అసెంబ్లీలో వచ్చిన మెజారిటీని మించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ప్రతి కార్యకర్త కృషిచేసి ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలన్నారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం అరాచకాలపై తాను పోరాటం చేశానని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యార్థుల నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తిచేసి సాగు తాగునీటికి ఇబ్బందులు లేకుండా నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం... కలిసికట్టుగా కృషి చేస్తాం

2

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి





## ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్




భువనగిరి మే 1 ప్రజాజ్యోతి : ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ హనుమంత్ కే. జండగే తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంటు ఎన్నికల ఓటరు,సమాచార స్లిప్పుల పంపిణీ, ఎపిక్

..మిగతా 2లో

# కార్మికుల సంక్షేమం కోసం... కలిసికట్టుగా కృషి చేస్తాం

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి

మిర్యాలగూడ, మే 01, ( ప్రజా జ్యోతి ): కార్మికుల సంక్షేమం, హక్కులు, అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలో ఉన్న విశాఖ ఫ్యాక్టరీ ఆవరణలో ఐ ఎన్ టి యు సి, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మిక దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఐఎన్టీయూసీ జెండాను ఎగరవేశారు, కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షపాతిగా ఎల్లప్పుడూ వారి అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్మికులకు అండగా తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పని చేస్తామన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

యాద్గార్ పల్లి లో :- మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐ ఎన్ టి యు సి, హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు, ఐఎన్టీయూసీ అధ్యక్షులు నక్క నగేష్, కార్యదర్శి బంటు రామచంద్రు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు, వెంకటయ్య,



చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్, జిల్లా వెంకటేశ్వర్లు, రామంజి శంకర్, రవి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు ప్రాంగణంలో ఘనంగా కార్మిక దినోత్సవం ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి జిల్లా జడ్జ్ జయరాజు

భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగనంలో జిల్లా న్యాయ,సేవ అధికార సంస్థ అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు,సంస్థ కార్యదర్శి,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత అంతర్జాతీయ కార్మిక దినోత్సవం,మే 'డె సందర్బంగా కోర్టు ప్రాంగణం లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహిం చారు.ఈ సందర్బంగా సమావే శములో పాల్గొన్న పారిశుధ్య కార్మికులు మరియు ఇతర కార్మికులకు న్యాయ మూర్తి కార్మిక సంక్షేమ చట్టాలు, కార్మికులకుగల చట్టపరమైన సంక్షేమ పథకాలు,న్యాయ సహాయం అర్హతలు,అంశాలపై అవ గాహన కల్పించారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్ మాట్లాడుతూ కార్మిక శక్తి దేశ భవితకు పునాది అని, కార్మికులకు ఉచిత న్యాయ సేవలు అందించటానికి తమ న్యాయవాదులు ప్యానల్ న్యాయవాదుల వ్యవస్థ ద్వారా న్యాయ సేవలు,అందిస్తు న్నారని తెలిపారు.ప్రభుత్వ న్యాయవాది నాగారం అంజయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమం ముఖ్యమని, వారికిగల చట్ట పరమైన హక్కుల సాధికారతలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహారించాలని ముఖ్యంగా అసంఘటిత రంగంలోని కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని తెలిపారు. డిప్యూటీ న్యాయ సహాయ న్యాయవాది జి.శంకర్ న్యాయ సహాయం పొందటములో కార్మికులకు ఉన్న అర్హతలు, తమ న్యాయ సహాయ కార్యాలయం అందించే సేవల గురించి తెలిపారు.కార్యాక్ర మములో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్,సహాయ ప్రభుత్వ న్యాయవాది బి.కేశవ రెడ్డి,సీనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కార్మికులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి...

కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో సదుపా యాల కల్పన,పోస్టల్ బ్యాలెట్, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన చర్యలు,హెూమ్ ఓటింగ్,పోలింగ్ సిబ్బందికి శిక్షణ,ఈవీఎం ల ర్యాండ మైజేషన్,వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలింపు, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్న భద్రతా చర్యలు,ఓట్ల లెక్కింపు కేంద్రాలతో పాటు,డిస్ట్రి బ్యూషన్,రిసీవింగ్ సెంటర్ల వద్ద చేసిన ఏర్పాట్లు, సువిధ ద్వారా అనుమతుల జారీ, సీ-విజిల్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడం తదితర అంశాలపై సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా భువనగిరి పార్లమెం టు పరిధిలో ఎన్నికల ఏర్పాట్లు గురించి కలెక్టర్ హనుమంతు కే.జండగే వివరించారు.39 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఓటరు జాబితా అందజే యడంతో,పాటు ఎన్నికల సాధార ణ పరిశీలకుల సమక్షంలో మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులందరికీ గుర్తులు కేటాయిం చామని, ఎన్నికల ఖర్చు నమోదుపై, ఎన్నికల ప్రవర్తన నియమా వళిపై వివరించామని, ఓటరు సమాచార స్లిప్పులు,ఓటరు గైడ్ పత్రాలను సిబ్బం




దిచే ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరుగుతున్నదని,కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు గడువు లోపు పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, 85 సంవత్స రాలు దాటిన సీనియర్ సిటిజన్ ఓటర్లు,దివ్యాంగ ఓటర్లు ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామని గోప్యతను,పాటిస్తూ ఓటు సేకరించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీ.ఓలు, ఏ.పీ.ఓ.లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలిస్తూ వెంట వెంట అనుమతులు జారీ చేస్తు న్నామని,సీ-విజిల్ ఫిర్యాదులతో పాటు,1950 ద్వారా వచ్చే ఫిర్యాదుల పట్ల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు రెవిన్యూ,కలెక్టర్ పి.బెన్ షాలోమ్ పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు

# పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

అలాగే నల్గొండ,భువనగిరి లలో పోటీ చేసే అభ్యర్థుల ఎక్కువ గా ఉండడంతో రెండు ఈ వి ఎం ఎస్ ఏర్పాటుతో బి.యు ల ఏర్పాటుకు ఎఫ్.ఎల్.సి చేపట్టడం జరుగుతుం దని తెలిపారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించన న్నట్లు తెలిపారు.ఎన్నికల మానిటరింగ్ సెల్ నుండి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నా మని తెలిపారు.ఇప్పటికే 7 కంపెనీ బెటాలియన్స్ వచ్చాయని మరో మూడు త్వరలో రానున్నాయని వివరించారు. పి.ఓ, ఏ.పి.ఓ లకు 3,4.తేదిలలో సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సి.విజిల్ 54 దరఖాస్తులను పరిష్కారించ మని,1950 కాల్ సెంటర్ ద్వారా 178 సమస్యలను పరిష్కరించామని,సువిదా 267 అనుమతులు 257 ఇచ్చామని మిగిలిన అనుమతులు త్వరలో ఇస్తామని తెలిపారు. 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలతో పాటు క్రిటికల్ కేంద్రాల్లో 229




కెమెరాలు బయట వైపు అమార్చనున్నట్లు తెలిపారు.అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ స్లిప్స్ పంపిణీ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆదనపు కలెక్టర్లు సి.హెచ్.ప్రియాంక, బి.ఎస్. లత,ఎఫ్.డి.ఓ రూపెందర్ సింగ్,ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా మేడే ఉత్సవాలు

**కార్మికులందరూ ఐక్యతతో తమ హక్కులు సాధించుకోవాలి.**

**భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్.**






నడిగూడెం, మే 01,ప్రజా జ్యోతి: మండల వ్యాప్తంగా వాడవాడలో మేడే ఉత్సవాలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎన్ టి యుసి, టిఎన్ టి యు సిలు వివిధ రంగాలకు చెందిన కార్మిక నాయకులు మేడే ఉత్సవాల సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు.మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాల సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ తమ హక్కుల సాధనకు కలిసికట్టుగా ఉద్యమాలు చేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు లేబర్ కార్డు ప్రభుత్వం ద్వారా పొందాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాల్లో మేడే కార్మిక అనుబంధ సంస్థలైన ఏఐటియుసి, సిఐటియుసి,ఐ ఎన్ టి యు సి, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు,భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్కే లతీఫ్,సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ. బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగులు వీరాంజనేయులు, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, హౌస్ వైరింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు బూరుగడ్డ థామస్, పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు నోచిన రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లికార్జున్, భవన నిర్మాణ కార్మికు సంఘం మాజీ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్,కార్మిక నాయకులు ధనయ్య, దేవరంగుల వీరయ్య, దుర్గారావు,గోపాల్, గుంజా వెంకన్న, లక్ష్మయ్య,రాము, గురువయ్య, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం భవన నిర్మాణ కార్మికులుగా పనిచేసి వృద్ధాప్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు, బీద కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు...

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

**జెండా ఆవిష్కరిస్తున్న ఎంఏ ఇక్బాల్.**



ఆలేరు, మే1,(ప్రజాజ్యోతి): కార్మికుల హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం ఏ ఇక్బాల్ ఆరోపించారు.బుధవారం రోజు ఆలేరు పట్టణంలో 138వ మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు మన దేశ సంపదను చౌకగా అమ్మేస్తుందని, చికాగో అమరవీరుల రక్త తర్పణతో సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిందని, దేశంలోని కార్మిక వర్గం యాజమాన్యాల కింద హక్కులను అడగకుండా కాలు కింద చెప్పు లాగా ఉండాలని చూస్తుందని అన్నారు. భవిష్యత్తులో రానున్న ఎన్నికల్లో దేశ కార్మిక వర్గం ఆదానీ అంబానీలకు కొమ్ముగాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రానున్న ఎన్నికల్లో కార్మికులకు పేదలకు సేవ చేసే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ను కార్మిక వర్గం తమ ప్రతినిధిగా పార్లమెంటుకు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి ఐ టీయూ పట్టణ కార్యదర్శి రమేష్, సత్యనారాయణ, కృష్ణ, సిపిఎం నాయకులు ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్, వడ్డెమాను విప్లవ్, మద్దెల కుమార్, చెక్క పరశురాములు, మాదాని నవీన్, గజ్జల నరసింహులు,, చింతల నాగరాజు, మొగిలిపాక కృష్ణ, ఘనగాని రాజు, ఎండి మతిన్, ఎర్ర రాజు, ఎక్కాలి దేవి భాస్కర్, కూరెళ్ళ రవి, అంగిరేకుల సత్యనారాయణ, మైలారం రమేష్, బజార్ హమాలీ కార్మికులు అంగిరేకుల సత్యనారాయణ, గోపాల్, సుంకరి బాలరాజు, రేగు వీరయ్య, బండ సిద్దులు, చిమ్మి సుధాకర్, మార్కెట్ హమాలీ కార్మికులు పేర బోయిన కృష్ణ, జోగు కుమార్, గుజ్జ ఐలయ్య, పరశు రాములు, జట్ట పాండు, లక్కాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 2న జరిగే కాంగ్రెస్ ర్యాలీని విజయవంతం చేయండి

సంస్థాన్ నారాయణపురం, మే 01, (ప్రజా జ్యోతి) : ఈనెల 2 న సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి కోరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ర్యాలీలో పలువురు ఎమ్మెల్యేలు, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని చంద్రారెడ్డి కోరారు.



# ఘనంగా 138వ మేడే వేడుకలు



కోదాడ రూరల్ మే 01( ప్రజా జ్యోతి): ప్రజా దీవెన కోదాడ కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 138వ మే డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామములో బోస్ సెంటర్ వద్ద ఉన్న కమ్యూనిస్టు పార్టీ జెండాను సిపిఐ నాయకులు బొల్లు ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో అనేక పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు అనేక పోరాటాలు నిర్వహించి సాధించుకున్నకార్మికుల చట్టాలను కాలరాస్తుందని ఆయన తెలిపారు ప్రభుత్వ కార్మిక రంగాలను విస్మరించి ప్రైవేటు రంగాలకు ఎర్రతివాసి వేస్తు దేశ సంపదను వారికి దోశి పెడుతుందని ఆయన తెలిపారు కార్మికులంతా ఏకమై ఐక్య పోరాటాలు నిర్వహించవలసిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు కార్మికులంతా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు తమర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ మండల సిపిఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు కార్మిక నాయకులు పోతురాజు సత్యనారాయణ సిపిఐ నాయకులు కొండ కోటేశ్వరరావు నిడిగొండ రామకృష్ణ మాతంగి గాంధీ కమతం పుల్లయ్య బత్తినేని శ్రీనివాసరావుకమతం కుటుంబరావు కాటమరాజు తమ్మినేని రమేష్ మందరపు బిక్షమయ్య సుందరయ్య బోడనాగులు కమతం అప్పారావు నడిగొండ శ్రీనివాసరావు బొమ్మ కంటి లక్ష్మీనర్సి కొండా జాలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇన్చార్జ్ ఎంపీడీవోగా దారా శ్రీనివాస్ బాధ్యత సేకరణ



నాగారం మే 01 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిషత్ కార్యాలయం ఇన్చార్జ్ ఎంపీడీవో గా ఎంపిఓ దార శ్రీనివాసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో జి శోభారాణి పదవి విరమణ పొందడంతో ఆయనకు పూర్తి అదనపు బాధ్యతను అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని వేసవిలో ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అని అన్నారు.

## చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



సంస్థాన్ నారాయణపురం, మే 01, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద కార్మికుల జెండాను ఆవిష్కరించారు . కార్మిక సంఘం అధ్యక్షుడు చెరుపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఎల్లప్పుడూ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నూలు రంగులు రసాయనాలను సబ్సిడీ ధరకే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు విడం సాయి కిషోర్, సింగం కృష్ణ, దోర్నాల కృష్ణ, గంజి అంజయ్య, సింగం భాస్కర్, దోర్నాల సత్యనారాయణ, విడం వెంకటేశం, గుర్రం సత్యనారాయణ ,మెకని రామకృష్ణ ,సూరపల్లి శ్రీనివాస్, కర్నాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

**ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షులు కొండమడుగు సత్తయ్య**

**ఘనంగా మేడే కార్మికుల దినోత్సవం**

భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో మేడే కార్మికుల దినోత్సవం పురస్కరించుకుని ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి అధ్యక్షులు కొండమడుగు సత్తయ్య మాట్లాడుతూ అమరుల త్యాగఫలమే మేడే అని కార్మికులు సాగించిన విరోచిత పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయి అని ఆ స్ఫూర్తి ప్రపంచ దేశాలతో కార్మిక వర్గం సంగటితమైతే తమ హక్కులు సాధించుకోవచ్చునని నమ్మకంతో ముందుకు కదిలారు ఉద్ఘాటించారు. కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చేరాల ఫ్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శి గోరుకంటి నవీన్ గోరకంటి నవీన్ సహాయ కార్యదర్శి శ్యామల లింగస్వామి కోశాధికారి కొనుగోని ధనంజయ్ మరియు కార్మిక నాయకులు నాయకులు తంగళ్ళ దశరథ కురుమ బుగ్గ నాగేష్ మోటి మల్లేష్ పెద్దల మల్లేష్ పొనమోని సాయిలు సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మే డే వేడుకలు

చౌటుప్పల్ మే 1( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో భవన కార్మిక సంఘం అధ్యక్షుడు బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని అధ్యక్షుడు బొడ్డు పరమేష్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు.



జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ కార్మికులు నినాదాలు చేశారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట సర్వయ్య, శ్రీరామ్ మహేష్, ఉబ్బు శంకరయ్య, ఆల్మసిపేట కైలాషం మహంకాళి, శ్రీరామ్ శివ, యాకేయ్య, ఎర్రగుంట స్వామి పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి): భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ సమావేశం సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా,మాట్లాడుతు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ మతోన్మాద పార్టీ ను ఓడించి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం లో అమలవుతున్న 6గ్యారంటీలా పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గా చామల కిరణ్ కుమార్ రెడ్డి ను,భారీ మెజారిటీ తో గెలిపించాలని, పిలుపునిచ్చారుఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి.రాష్ట్ర నాయకులు శివరాజ్ గౌడ్ బ్లాక్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్.ఎంపీపీ నిర్మల, శివానంద్ పోత్నాక్ ప్రమోద్ కుమార్.తంగెళ్లపల్లి రవి కుమార్.జంగ్గయ్య.సతీష్ పవన్.పిన్నం రాజు,ననం కృష్ణ, శంకర్ బాబు కోట,స్వామి. మంగ ప్రవీణ్,ఏడు మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

దేవరకొండ మే 01(ప్రజా జ్యోతి): దేవరకొండ మండలంలోని ఇదంపల్లి గ్రామంలో ఫ్యాన్ రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై వ్యక్తి మరణించి న ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.సీఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజున ఉదయం 11 గంటల సమయంలో ఇద్దం పల్లి గ్రామస్తుడైన పిన్నపురెడ్డి జైపాల్ రెడ్డి ఎలక్ట్రిషన్ పనిలో భాగంగా తన గ్రామస్తురాలైన ఎస్.కె బాల్ బి ఇంటికి ఫ్యాను రిపేరు చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఫ్యాన్ రిపేర్ చేస్తూ కరెంట్ షాక్ గురై చనిపోవడం జరిగినది. మృతుడు పిన్నపురెడ్డి జైపాల్ రెడ్డికి వయసు 48 సంవత్సరాలు ఉన్నట్లు పేర్కొన్నారు మృతుడి తండ్రి పిన్నపురెడ్డి పాపిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు..



# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం వేడుకలు

నాంపల్లి,మే,01(ప్రజాజ్యోతి):ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలోని మేళ్ళవాయి, వివిధ రంగాలకు సంబంధించిన యూనియన్ దిమ్మల వద్ద సిపిఎం,సిఐటియు జెండాలను తోరణాలతో అలంకరించి, జెండాలను ఎగరేశారు. కార్మికుల ఐక్యతను చాటుతూ, మే డే విష్థతను నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరం లో 1835 లో జరిగిన పెట్టుబడి దారులకు కార్మికులకు మధ్య జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు మరణించారాని వారన్నారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా,18గంటల పనివిదానాన్ని వ్యతిరేకిస్తూ 8గంటల పని విధానం కావాలని నాడు జరిగిన పోరాటంలో అమరుల నెత్తురు లో తడిసిన గుడ్డను కార్మికులు ఎత్తి నినదించారని వారన్నారు. నాటి నుండి నేటివరకు కార్మికుల కొరకు కష్టజీవులకొరకు వారి సమస్యలు పరిష్కారం కొరకు పోరాడుతున్నదని



వారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తెచ్చిందని వారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ల పరం చేస్తూ.. కార్మికుల తో వెట్టిచాకిరీ చేయించడానికి పాల్పడుతుందని, 8గంటల పనివిధానాన్ని రద్దుచేసి 12గంటల పని విధానాన్ని అమలుకు కుట్రలు చేస్తుందన్నారు. అన్ని రంగాల కార్మికులకు, రైతులకు,పేదలకు దళితులకు, ప్రమాదకారిగా మారిన మతతత్వ బిజెపి పార్టీని ప్రజలు కార్మికులు వ్యతిరేకించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిఐటియు పక్షాన నిలబడి సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. నిరంతరం కష్టజీవుల కార్మికుల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని ఈ సందర్భంగా విన్నమించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, హమలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పూల శివ, గోపాల్, సత్తయ్య, యాదయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్, నరసింహ, లింగస్వామి అశోక్ , భవన నిర్మాణ కార్మిక సంఘాలు అధ్యక్షులు నేర్లకంటి పురుషోత్తం, నాంపల్లి శ్రీనివాస్, ధోటి నరసింహ, కామింశెట్టి శ్రీకాంత్, యాదయ్య కొండయ్య ఆంజనేయులు ఈశ్వరయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్ కార్యదర్శి పల్లేటి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, స్వామి, ఇరిగి వెంకటయ్య, మరియమ్మ, సులోచన, వివో ఏల సంఘం మండల అధ్యక్షురాలు ఎస్.కె సైదాబి, అలివేలు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలమే మేడే

**సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు**

పెన్ పహాడ్ ప్రతినిధి మే 1(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ళ. గాజుల మల్కాపురం గ్రామాలలో బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను జయప్రదం చేయడం జరిగినదిని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవంమే "మేడే" సూచిక కార్మికుల హక్కుల కోసం నినాదించిన మహా జ్వాల గటం 138 ఏళ్ల క్రిందట కార్మికులు సాగించిన విరోచన పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయి ఆ స్ఫూర్తి ప్రపంచ దేశాలతో కార్మిక వర్గం సంగటితమైతే తమ హక్కులు సాధించుకోవచ్చునని నమ్మకంతో ముందుకు కదిలారు అనేక చట్టాలు రూపొందించగలిగారు అటువంటి గొప్ప చరిత్ర కలిగిన ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటారు కార్మిక సంఘాల నిర్మాణం అణగదొక్కబడిన కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం చైతన్యవంతంగా పోరాటాలు జరపడానికి వీలుగా కార్మిక సంఘాలు నిర్మాణానికి పూనుకొన్నది చారిత్రకమైన మేడే1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి లక్ష సాధనకు శ్రామిక వర్గ ఐక్యత కీలకము మేడే రగిలించిన పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని అమరులు ఆశల అడుగుజాడలో కార్మిక వర్గం కదం తొక్కాలి మేడే గతించిన చరిత్ర కాదు గర్జిస్తున్న కార్మికుల జన చరిత్ర అని నినాదించాలి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించి పోరాడి వరదలుగా ఏరులై పారుతున్న రక్తాన్ని నుండి పుట్టినది ఎర్రజెండా కార్మికులు తమ పోరాటాలు ద్వారా హక్కులను సాధించుకున్నారని అన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన "మేడే" ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు





గుర్రం గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి కొండమిది రాములు సిపిఎం పార్టీ నాయకులు వెన్న వెంకటరెడ్డి నలబోలు వెంకటరెడ్డి కొండమీది గోపయ్య గుడిపూరి వీరయ్య దొంతగాని కనకయ్య బెల్లంకొండ శ్రీరాములు బెల్లం డాంగే గొబ్బి సోమయ్య బండి లచ్చిరెడ్డి మండాది పాపయ్య మండవ లలిత మిరియాల అరుణ మామిడి నిర్మల బెల్లంకొండ విజయ బెలకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



అడ్డగూడూరు మే 1 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏ ఐ టి యు సి ఆటో యూనియన్ ఆధ్వర్యం లోనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటానికి మరణించిన కార్మికుల రక్తంతో తడిచిన కార్మికుని చొక్కా నే ఎర్రజెండా గా ఆవిష్కరించిందని అన్నారుఆరోజు జరిగిన పోరాటం గుర్తుగానే ఈరోజు మే డే గా కార్మికుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ ఏఐటీయూసీ ఆటో యూనియన్ అడ్డగూడూరు మండల నాయకులు ఎలిజాల అశోక్ గడ్డం శంకరయ్య బాలెంల పరుశరాములు పనికిరా సూర్య కుమార్ ఎండి కాలిక్ భాయ్ కే భూషణం బిక్షం రెడ్డి సిపిఐ నాయకులు చుక్క ముత్తయ్య చేడే నాగేష్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ వల్లంపట్ల రవీందర్ రాచకొండ సతీష్ బొమ్మగాని అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

## మతోన్మాద బిజెపి పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలి

**నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి.**

**పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మార్పీఎస్ టిఎస్ సంపూర్ణ మద్దతు - జిల్లా అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాదిగ.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి):వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 29 రాష్ట్రాల్లో దళితులను అణచివేసే పార్టీలకు ఓటు వేయొద్దని వంద రోజుల్లో బిజెపి ఏబిసిడి వర్గీకరణ చేస్తామని మాట తప్పిందని ఆరోపించారు.ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో మాదిగల సంక్షేమానికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీని మే 13న జరిగే రాష్ట్రంలోని 17 లోక్ సభ స్థానాల్లో అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు.మాదిగలకు సబ్ ప్లాన్ నిధులు కేటాయించకుండా కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒరిగిందేమీ లేదని విమర్శించారు.దేశవ్యాప్తంగా దళిత మహిళలపై హత్యలు,అత్యాచారాలు,జరుగుతున్నాయని వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు.ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య,జిల్లా గౌరవ అధ్యక్షుడు దుబ్బ రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుడెపూరి ఉపేందర్,సూర్యాపేట మండల అధ్యక్షుడు చింత సైదులు,నకిరేకంటి అశోక్,వేదాసు గోపి,దుబ్బ రమేష్,దున్న దయాకర్,పాల్వాయి ప్రసాద్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వర్ధమాని గూడెం బిఆర్ఎస్ నాయకులు

**బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్ రద్దు తథ్యం....**
**దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్**



కొండ మల్లేపల్లి మే 01 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండలంలోని వర్ధమాని గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంతు, శ్రీను,రాములు,సురేష్,కిషన్ వారితో పాటు 30 కుటుంబాలు ,కార్యకర్తలు భారీ మొత్తంలో బిఆర్ఎస్ పార్టీని రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్. చేరికల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి పార్టీకి ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దు తథ్యమని ,అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కడానికి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలి అన్నారు.

భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరాలుగా దేశాన్ని మతం ముసుగులో పట్టిపిడిస్తూ , ప్రశ్నించే గొంతులను కట్టడి చేస్తూ, కార్పొరేట్ దోపిడిదారులను దేశం సొత్తును కట్టుబెట్టిందని మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే అధికారం చేపట్టిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తారని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని ఈ ఎన్నికల్లో ముందుకు సాగుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బిజెపికి, బీఆర్ఎస్ కి ఓటు వేస్తే మన కంటిలో మనమే వేలు పెట్టుకున్న వాళ్ళం అవుతామని, అందుకు మనమందరం అప్రమత్తంగా ఉండి నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ మధు నాయక్,బ్రహ్మయ్య,వెంకన్న, జగదీష్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార సభను విజయవంతం చేయాలి

**రైట్ అప్ సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు**



చిలుకూరు మే 01 (ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలో ఈ నెల మూడో తేదీన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రచార సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రచార సభ లో నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోపాటు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు జరిగే ఈ ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు, జిల్లా కార్యదర్శి రాయబారం వెంకటేశ్వర్లు, నాయకులు ఎడవల్లి పుల్లారావు, బజ్జూరి వెంకటరెడ్డి, వట్టికూటి నాగయ్య , బొలిశెట్టి నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, కొండ ప్రభాకర్, కొడారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శం

రామన్నపేట మే 01 ప్రజా జ్యోతి: నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం మండల నాయకులు వేముల సైదులు అన్నారు. కక్కిరేణి గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులతో కలిసి మేడే కార్యక్రమం నిర్వహించిన అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య గారి 111వ జయంతి కార్యక్రమాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.. ఈ సందర్భంగాహమాట్లాడుతూ ప్రజలే తన బిడ్డలనుకొని ప్రజాసేవ కోసం పిల్లల్ని సైతం కనకుండా కడవరకు నమ్మిన సిద్ధాంతం కొరకు పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు అనీ వారసత్వముగా గా వచ్చిన భూమిని సైతం ప్రజలకు పంచి పెట్టిన ప్రజా సేవకుడు ఎలాంటి ఆడంబరాలకు పోకుండా సైకిల్ పై పార్లమెంట్ కీ వెళ్లి ప్రజా సమస్యల పై ప్రశ్నించిన ప్రజా గొంతుకగా నిలిచి నేటి సమాజంలో అడుగడుగునా అవినీతి కమ్ముకున్నహాసమాజంలో సుందరయ్య నీ లాంటి నేతలు ఎందరయ్యా"అని ప్రశ్నించారు వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్యహాగ్రామ హామాలి సంఘం అధ్యక్షులు తెడ్ల బోర్ర య్య , వేముల వెంకన్న , కోళ్ల గణేష్ , నల్ల ముత్తయ్య , బేక్కంటి రమేష్ , సైదులు , నరసింహ తదితరులు పాల్గొన్నారు.





## ఇంటి పన్నుల వసూళ్లు భేష్

**కోదాడ మున్సిపల్ పరిధిలో 2 కోట్లు వసూలు**
**కమిషనర్ రమాదేవి**

కోదాడ టౌన్ మే 1( ప్రజా జ్యోతి): కోదాడ మున్సిపల్ పరిధిలో 2024.25 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు రెండు కోట్ల రూపాయలు వసూలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.5 శాతం రీబేటు తో రెండు కోట్ల రూపాయలు వసూలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ఓ విజయేందర్ రెడ్డి, మేనేజర్ రమేష్, పారావీరయ్య,బిల్ కలెక్టర్లు ఉన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం

మునగాల మే 01 (ప్రజా జ్యోతి): ఎనిమిది గంటల పని దినానికై 1886 మే 1 పోరాడి హక్కులు సాధించారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. బుధవారం మేడే సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో కార్మికులు సిఐటియు జెండాను ఎగరేయడం జరిగినది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ అమెరికా చికాగో నగరం హే మార్కెట్ లో లక్షలాదిమంది కార్మికులు రోజుకి 18,20,గంటలు పని చేయిస్తున్న కంపెనీల యజమానులకు వ్యతిరేకంగా 8 గంటల పని దినానికై పోరాటం కొనసాగించి హక్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు, జానయ్య, మైసయ్య సాలయ్య శీను, నాగయ్య, రవి, సుందర్, భవన నిర్మాణ కార్మికులు, దస్తగిరి,సైదా, నాగరాజు, ఆంజనేయులు, జిపి కార్మికులు, ముత్తయ్య, రాజు,వెంకన్న, వెంకటయ్య, పెయింటింగ్ కార్మికులు లింగయ్య, రమేష్, వివిధ రంగాల కార్మికులుపాల్గొన్నారు





## ఇంద్రియాలలో బిజెపి ఇంటింటా ప్రచారం

భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి): మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రయోజనలు దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీకి ఓటేసి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్ రాష్ట్ర నాయకులు సురకంటి రంగారెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేశం గౌడ్ మండల సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మణ్ గౌడ్ బండి మల్లేష్ గౌడ్ మండల ఎస్టీ మోర్చ నాయకులు కే లింగం నాయక్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు ఎర్ర కంట్లం మహేష్ గౌడ్ చింతల ఉపేందర్ ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రం గౌడ్ ఉపాధ్యక్షులు బండి గోవర్ధన్ గౌడ్ కోశాధికారి గరిసే మురళి రాజు నాయక్, పెద్దిరెడ్డి నరసింహ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘించరాదు

**చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా ఎన్నికల నియమావళి ఉల్లంఘించరాదని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి కోరారు. భూదాన్ పోచంపల్లి పోలీస్టేషన్ పరిదిలో పట్టణ కేంద్రంలో



చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి సీఐ రాములు ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ఏరియా డామినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో సంభాషించి ప్రజలకు హాని కలిగించే సమస్యలు మరియు స్థానిక ఇబ్బందుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శంకర్ నాయక్ సైదిరెడ్డి పోలీసు సిబ్బంది మహమ్మద్ షరీఫ్ ముత్తయ్య గౌడ్ సీఐఎస్ఎఫ్ టీం, ఏఆర్ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్ మే 1( ప్రజా జ్యోతి ) సంస్థ నారాయణపురం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బైక్ మెకానిక్ వర్జల ప్రవీణ్ ను చౌటుప్పల్ రూరల్ మెకానిక్ యూనియన్ సభ్యులు బుధవారం ప్రవీణ్ స్వగ్రామం మునుగోడు మండలం ఇపర్తి గ్రామం లో పరమర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.29 వేలను అందజేశారు. ఈ కార్యక్రమం చౌటుప్పల్ రూలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు బోయ యాదయ్య, ఉపాధ్యక్షుడు వినుకొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి పాక రాము యాదవ్, ప్రచార కార్యదర్శిలు సుర్కంటి జానా రెడ్డి, ఆంజనేయులు చారి, అలాం,కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## క్రిశాంక్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకుల నిరసన

చౌటుప్పల్ మే 1( ప్రజా జ్యోతి ) తెలంగాణలో హిట్లర్ పాలన కొనసాగుతుందని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు గిర్కటి గౌడ్ లు ఆరోపించారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ అక్రమంగా అరెస్టు చేశారంటూ బుధవారం బిఆరెస్ పార్టీ నాయకులు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ముందు నిరసన చేపట్టారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వెళ్తున్న బిఆరెస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్ ను చౌటుప్పల్ పోలీస్ లు కారణం లేకుండా అరెస్టు చేశారని ఆరోపిస్తున్నారు.క్రిశాంక్ అక్రమ అరెస్టు ను సింగిల్ విండోస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ లు ఖండించారు. క్రిశాంక్ ని వెంటనే విడుదల చేయాలని బిఆరెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో చిన్నం బాలరాజు, ఉడుగు మల్లేష్, గంజి విజయ్, ఈడుదూల రాంప్రసాద్, నర్రి బాలరాజు, జింక ఆంజనేయులు, మల్కాగిరి శ్రీశేలం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చిన్నఅడిశర్లపల్లి బీఆర్ఎస్ నాయకులు

కొండమల్లేపల్లి మే 01 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామ పంచాయతీ నుండి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి సమక్షంలో పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.చేరిన వారిలో రావుల గోవర్ధన్,



కూర లక్ష్మయ్య , వస్కుల రవి, గాదగోని రమేష్ , కూర రాజు తదితరులు చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,పెద్ది శెట్టి సుధాకర్, ఎంపీటీసీ రాణి రాజు నాయక్ , కూర సాలయ్య,నేనావత్ శ్రీను, యాదగిరి,దేవేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



నాగారం,మే 01, ప్రజా జ్యోతి. కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడారు రజనికర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో నూతనంగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకోవాలని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ నాయకులు కులమతాలను రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కడారి సోమయ్య,సురేందర్ రెడ్డి, మల్లేష్,బిక్కి శ్రీను, చిప్పలపల్లి ఉపేందర్, వెంకట్ రెడ్డి, కిష్టయ్య, రమేష్, కొమ్ము ఏక స్వామి, కడారు రూపేష్ రెడ్డి, కన్నెబోయిన అంజయ్య, పొదిల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణ చర్యలు చేపట్టని ఇటుక బట్టీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**మూడవత్ జగన్ నాయక్**

మిర్యాలగూడ, మే 01, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి కాలుష్య నివారణ చర్యలు చేపట్టని ఇటుక బట్టీల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని సిపిఎం యువజన నాయకుడు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ డిమాండ్ చేశారు. బుధవారం ఇటుక బట్టీలను పరిశీలించి మాట్లాడుతూ ఈ ఇటుక బట్టీ లవల్ల సమీప కాలనీలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కెసిఆర్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లే బాటను కూడా యజమాన్యం వారు ఆక్రమించడంతో,కాలనీ లోకి రాకపోకలకు



ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఇటుక బట్టీల నుండి విపరీతంగా వచ్చే దుమ్ము, దూళి కాలనీలో ఉండే ప్రజలు ఇండ్లలో చేరి కనీసం తినే అన్నం, నీళ్లు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విషయంపై మిర్యాలగూడ ఆర్డీవో, మైనింగ్ అధికారులకు పిర్యాదు చేసినా, చూసి చూడనట్టు కాలనీ వ్యవహారిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు బట్టిలను పరిశీలించి యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణం అక్కడి నుంచి ఇటుక బట్టీలను తొలగించాలని, కాలనీ ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాలనీ ప్రజలతో శ్రీనివాస్ నగర్ నుంచి మిర్యాలగూడ ఆర్డివో కార్యాలయం వరకు పాదయాత్ర చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మోహన్, తిరుమలేష్,రంగా, తరుణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సివిల్ జడ్జీ శ్యామ్ సుందర్**

కోదాడ టౌన్ మే 1 ( ప్రజా జ్యోతి): కార్మికులు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జీ శ్యామ్ సుందర్, జూనియర్ అడిషనల్ జడ్జీ భవ్య శ్రీ అన్నారు. బుధవారం కోదాడ కోర్టు ఆవరణలో మేడే సందర్భంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. ప్రతి కోర్టులో లీగల్ ఎయిడ్ న్యాయవాదులు, వాలంటీర్లు ఉంటారని వారి ద్వారా సలహాలు



సూచనలు పొందవచ్చాన్నారు. ప్రతి అసంఘటిత కార్మికుడు విధిగా వారి అనుబంధ సంస్థల నుండి గుర్తింపు కార్డు పొందా లన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి,సహాయ కార్యదర్శి హనుమంత రాజు, కోదూరు వెంకటేశ్వర్లు, మంద వెంకటేశ్వర్లు దొడ్డ శ్రీధర్, హేమలత, ధనలక్ష్మి ,సామా నవీన్, నాగుల్ పాషా, న్యాయవాదులు ఉయ్యాల నరసయ్య, జానీ పాషా, సగం వెంకటాచలం, పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి ,న్యాయవాదులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వ్యతిరేకంగా బిజెపి పని చేస్తుంది

సంస్థాన్ నారాయణపురం, మే 01, (ప్రజాజ్యోతి) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ అన్నారు. సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులంతా ఎనిమిది గంటల పని కోసం జరిగిన పోరాటంలో విజయం సాధించారన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా కార్మికులంతా ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. కానీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులను కాలరాస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వారి పని కూడా అదనంగా చేయిస్తున్నారన్నారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే కార్మికులకు హక్కులు లభిస్తాయని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, అలవెల్లి ముత్యాలు, వీరమల్ల యాదయ్య, గడ్డం యాదగిరి, సర్వే నరసింహ, సింగపంగ రమేష్, కొమ్ము సుధాకర్, భీమనపల్లి గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయం

సంస్థాన్ నారాయణపురం, మే 01, (ప్రజాజ్యోతి) : బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపు ఖాయమని సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, ఎంపీటీసీ ఈసం యాదయ్యలు అన్నారు. సంస్థ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కేసీఆర్ భువనగిరిలో బిసి బిడ్డను నిలబెట్టారన్నారు. అతన్ని గెలిపించుకునే బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నల్పరాజు స్వామి, టిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు నలపరాజు రమేష్, వచ్చిందా ఇప్పుడు అడుగు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల జంగయ్య,



కార్యదర్శి కట్టెల మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ వీరమల్ల లింగయ్య గౌడ్, నాయకులు నలపరాజు నరసింహ, వేనుముల జగన్ రెడ్డి, వర్ధన్ నాగార్జున, కురుమతి రమేష్, బాలగోని చంద్రయ్య, కట్టెల సత్తయ్య, పగిళ్ల రవీందర్, రామోజీ శ్రీనివాస్, జాజుల ముఖేష్, వీరమల్ల నవీన్, చిలువేరు నరేందర్, బోయ చందు, ఈసం రామకృష్ణ, వర్ధన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో ఘనంగా మేడే ఉత్సవాలు



హాలియా,మే1(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఐ ఎన్ టి యూ సీ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్మికులు కర్షకులు కోసం నిరంతరం పరితపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు.కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే కార్మికులకు కర్షకులకు బీదలకు ప్రమాదకరంగా మారే ప్రమాదం ఉన్నదని చెప్పారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు మీ అందరి గెలుపు అని వ్యాఖ్యానించారు.అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తానని ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు,చెన్న కృష్ణ,సైదా, వెంకట్ గౌడ్,కాశమ్మ,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లతో బుద్ధి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**



తుంగతుర్తి మే 01 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు అయిన ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని, ఎంపీ ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులు ఈ విషయమై నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల మూడో తారీకు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమ సన్నాహక సమావేశం సందర్భంగా బుధవారం బుధవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయడం తెలియదని ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారన్నారు. హామీలను అమలు చేయడం చేతగాక బీఆర్ఎస్ పార్టీ పథకాలనే కొనసాగిస్తున్నారన్నారు. వృద్ధులకు రూ.4వేల పెన్షన్, వికలాంగులకు రూ.6వేల పెన్షన్, కల్యాణలక్ష్మి తులం బంగారం మాటలను ప్రభుత్వం మరిచి పోయిందన్నారు. ఇప్పటికీ కేసీఆర్ అమలు చేసిన పెన్షన్లు, కల్యాణ లక్ష్మి చెక్కులనే ఇస్తున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500 అందించే గ్యారంటీని అటకెక్కించి కొత్తగా మహిళలను మోసం చేసి పార్లమెం ట్ ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి ఋణాలంటూ, ఇన్సూరెన్స్ అంటూ కొత్తనాటకం మొదలు పెట్టిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పంటపొలాలకు నీరందక నిరాశతో ఉన్నారన్నారు. ఈ నియోజకవర్గంలో కాలేశ్వరం నీళ్లతో లక్షలు ఎకరాలకు నీళ్లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, సంకేపల్లి రఘునందన్ రెడ్డి,మహిళా కమిటీ అధ్యక్షుడు తునికి లక్ష్మి,దొంగరి గోవర్ధన్, దుర్గయ్య, తునికి సాయిలు, చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్ తో పాటు వివిధ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ,ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు





కొండ మల్లేపల్లి, మే 01, ప్రజా జ్యోతి: ఏఐటీయూసీ,ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలో జెండా ఆవిష్కరించి ఘనంగా 138వ మే డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అన్ని ట్రేడ్ యూనియన్ వర్గాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ నినాదంతో ప్రపంచ కార్మికులారా ఒకే తాటిపై పయనిస్తూ మన హక్కుల కోసం పోరాడిన వీరులెందరో ఉన్నారు. ఆనాడు చికాగో నగరంలో ప్రారంభమైన ఉద్యమ పోరాటం నేడు సుస్థిర ఎర్ర జెండాగా మారి పోరాటాలకు స్ఫూర్తిగా నింపిందన్నారు. అలాగే మనకు అవసరమైన కార్మిక చట్టాలను తెచ్చి పెట్టిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి మన హక్కులు సాధించుకుందామని వారంతా పిలుపునిచ్చారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎడమ సుమతి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం శేఖరా చారి, కళ్ళు చరణ్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ్య నాయక్, సురేందర్ రెడ్డి, జితేందర్, సోమలా నాయక్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి వెంకటయ్య, అంగన్వాడి నాయకులు కోట్ల శోభారాణి, రామావత్ బాలు, రామావత్ బోడ, రామస్వామి, శంకర్, రామావత్ సోమల తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

మోతె మే 1( ప్రజాజ్యోతి )::చికాగో అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపు నిచ్చారు. బుధవారం మోతె మండల పరిధిలోని రాఘవాపురం, మోతె , సిరికొండ, రావి పహాడ్, బురకచర్ల, తుమ్మలపల్లి, గ్రామాలలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు సాగించిన పోరాటంలో అనేక మంది కార్మికులు చనిపోయారని చనిపోయిన కార్మికుల రక్తం నుండి ఎర్ర జెండా పుట్టిందన్నారు. చికాగో అమరవీరుల పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా 18 గంటల పని విధానం రద్దయిందన్నారు. దాని మూలంగా ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం రోజుకు ఎనిమిది గంటలు పని సాధించటం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారం కొచ్చినబిజెపి ప్రభుత్వంకార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూకార్మిక చట్టాలనురద్దు చేస్తుందన్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజిస్తూ కార్మిక వ్యతిరేకవిధానాలకు పాల్పడిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంకార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తూ పేదలపై, రైతాంగంపై, కార్మిక వర్గంపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. వివిధ గ్రామాలలో జరిగిన మేడే కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, కక్కిరేణి సత్యనారాయణ, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీను, సోమ గాని మల్లయ్య, వెలుగు చేగువేరా మధు, రేపాల వెంకన్న, బోడ పట్ల హుస్సేన్, కాంపాటి జానయ్య, ఎలిగే వెంకటరెడ్డి, బ్రహ్మాచారి, బాపనపల్లి నాగయ్య, సిఐటియు నాయకులు ఒగ్గు సైదులు, రంగయ్య, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యములో ఘనంగా మేడే వేడుకలు



తుంగతుర్తి మే 1 (ప్రజా జ్యోతి) : 138 వ మేడే వేడుకలు అన్నారం, వెంపటి, గొట్టిపర్తి, వెలుగు పల్లి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోతు రాజారాం జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.మేడే స్ఫూర్తి తో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గూగులోత్ రాజారామ్, జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్యామ్ సుందర్ లు పిలుపునిచ్చారు.ఆనాడు చికాగో నగరం లో పని గంటలు తగ్గించాలని ఎంతో మంది రక్తాన్ని చిందించారని అన్నారు. ఆ పోరాట పటిమ తో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాల పై మేడే స్ఫూర్తి తో ఉద్యమించాలని అన్నారు. మూర గుండ్ల లక్ష్మయ్య మాట్లాడుతూ.. కార్మికులందరూ ఐక్యగా ఉండి తమ హక్కుల సాదన ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమము లో ఏ ఐ టి యు సి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, నాయకులు పాల్వాయి పున్నయ్య, ఎల్లయ్య, నర్సయ్య, యేసు, లక్ష్మయ్య, ఉస్సేన్, రాజు, లింగమల్లు, శంకర్, తదతరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ మునీర్**

మిర్యాలగూడ, మే 01, ( ప్రజా జ్యోతి ): సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తారీకున మిర్యాలగూడ లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మేడే రోజు చైతన్య నగర్ లో చౌదరి ఫంక్షన్ హాల్ లో నడుస్తున్న పతంజలి నిత్య యోగ సెంటర్,జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంజలి యోగ సెంటర్ నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 70 మందికి బీపీ, షుగర్,థైరాయిడ్,కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. మిర్యాలగూడ లోని విజన్ కంటి వైద్యశాల నిర్వాహకులు జాఫర్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను వినియోగించుకోవాలని %శ్రీ%తెలియజేశారు.ఈకార్యక్రమంలో నాగేందర్,శ్రీనివాస్,కిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, యోసన్న రెడ్డి, మంగాదేవి,లక్ష్మి, జ్యోతి, రమ, కుమారి, వసంత, జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి,కృష్ణ,సాహిర్ సాయి,అఖిల్,చరణ్, మదీహ, ఫాతిమా, వరలక్ష్మి, నసీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# మే డే ఉత్సవాలలో యువ నేతలు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, సిద్ధార్థ




మిర్యాలగూడ,మే 01, ( ప్రజా జ్యోతి ): ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం లోని విశాఖ ఇండస్ట్రీస్ ఎంప్లాయూస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాలలో బిఆర్ఎస్ యువ నాయకులు సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ , మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనయుడు యువనేత నల్లమోతు సిద్దార్ధతో కలిసి జెండా ఆవిష్కరించారు, అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

కార్మికుల సమస్యల కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, బిఆర్ఎస్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, జెర్రిపోతుల రాములు గౌడ్, గోవింద్ రెడ్డి, విశాఖ ఇండస్ట్రీస్ ఎంప్లాయూస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబురాలు

**పట్టణంలో భారీ బైక్ ర్యాలీ**

మిర్యాలగూడ, మే 01, ( ప్రజా జ్యోతి ): ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ

హక్కులను సాధించుకునేందుకు కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు..కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి, పోరాడి సాధించినఅంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కార్మికులకు శు భాకాంక్షలు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి నుంచి వివిధ కార్మిక సంఘాలకు చెందిన కార్మికులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీను నిర్వహించారు.ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బిఆర్టియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను, ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రైస్ మిల్ డ్రైవర్స్, హమాలీ వర్కర్స్ యూనియన్



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను, రైల్వే స్టేషన్ గెట్ వద్ద రైల్వే ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి భాస్కర్ రావు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్నాభీమోజు నాగార్జున చారి , మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ, కార్మిక విభాగ అద్యక్షులు ఐల వెంకన్న, పట్టేం



శ్రీనివాస్, అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు కరీం, చౌగాని బిక్షం, కౌన్సిలర్లు ఇలియాస్, భీమ్లా నాయక్, బాసాని గిరి,యం.డి షోయబ్, ఖాజా మొయినుద్దీన్, జొన్నలగడ్డ రంగారెడ్డి, పునాటి లక్ష్మీ నారాయణ, మాజీద్, దినేష్, మట్టపల్లి సైదులు యాదవ్, శ్రావణ్ రెడ్డి, ధీరావత్ రవి నాయక్, నల్లగంతుల నాగభూషణం, జానకి రెడ్డి, కొడిరెక్క మట్టయ్య, సందేశీ అంజన్ రాజు, పద్మశెట్టి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించాలి



చండూర్, మే,01 (ప్రజా జ్యోతి): మే13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు గెలుస్తాయని చండూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్ గంటేకంపు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17ఎంపీ స్థానాలకు 14 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని, రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమన్నారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని లక్ష మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా నిరంతరం శ్రమించాలని కోరారు.

## మాజీ ఎంపీటీసను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నార్కట్ పల్లి మే1( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం కొండపాకని గూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బైరోజు నరసింహ చారి అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం నకిరేకల్( మాజీ )శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టెమల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ పావని శ్రీధర్, చిట్యాల రవిచంద్ర, మేక వెంకట్ రెడ్డి, కొమ్మనబోయిన పరమేష్ యాదవ్, జానీ, పరశురాం, రవి, బైరోజు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామలను గెలిపించి మతోన్మాద బీజేపీని ఓడించండి

**బర్రె జహంగీర్**

భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇప్పటికే ఐదు కాంగ్రెస్ ప్రభుత్వం,6గ్యారంటీ ల ఉచిత పథకాలను కొనసా గిస్తుందని,మిగతా పథకాలు లబ్ది పొందాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు.వేసి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ ఆర్ ఎస్ ఎస్ మతోన్మాద శక్తులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రముంలో సిరిపంగ నాగరాజు, ఉడత రమేష్,ఉట్కూరి భరత్ గౌడ్,చందుపట్ల విశేశ్వర్ రావ్,గోపే,శివ,కూర శివ,కుర్మ సుధాకర్,ఆంజనేయులు,కూర నాగేందర్,కూర సిద్దేశ్,లోకదాస్ స్వామి,భాను,తాటికాయల సత్యనారాయణ తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

**ఐఎన్టిసి జిల్లా ఉపాధ్యక్షుడు కరెంటోత్ ప్రజ్ఞానాయక్**



సంస్థాన్ నారాయణ పురం, మే 01, (ప్రజా జ్యోతి) : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల ఎ ా క ్ ్క ల న ం కా ల రా న ్త న్నా ర ని ఐఎన్టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్య క్షుడు కరెంటు ప్రజ్ఞానాయక్ విమర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం ఐ ఎన్ టి సి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఐ ఎన్ టి సి మండల అధ్యక్షుడు రాచకొండ లింగస్వామి ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రజ్ఞ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పోరాటాల అనంతరం కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అన్ని దేశాలలో ఏర్పాటు చేశారన్నారు. కానీ ఇప్పటికీ కొన్ని కార్పొరేట్ శక్తులు తమ కంపెనీలలో 10 నుంచి 12 గంటల వరకు పనులు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తూ కార్మికులతో అధిక పని గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కార్మికులంతా ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి చౌటుప్పల్ డివిజన్ ఉపాధ్యక్షుడు నక్క రమేష్, రాజీవ్ గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పులమోని శంకర్, మండల ప్రధాన కార్యదర్శి సుక్క శ్రీను, కంకణాలగూడెం అధ్యక్షుడు సిరిపంగి గోపాల్, అల్లందేవిచెరువు గ్రామ అధ్యక్షుడు చిరగోని మహేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి చంద్రారెడ్డి, నాయకులు ఉప్పల లింగస్వామి, రతిపల్లి యాదయ్య, మీనుగు గోపాల్, రమేష్ నాయక్, జక్కల యాదయ్య, ఎండి మూసా ఖాన్, నయీమ్ షరీఫ్, గుణగంటి రాజు ,ఏపూరి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుతారి మేస్త్రీల కార్మిక విభాగం ఘనంగా మేడే పండుగ



పెన్ పహాడ్ ప్రతినిధి మే 1(ప్రజా జ్యోతి): ఉప్పర సుతారి మేస్త్రీల కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం ధూపహాడ్ గ్రామంలో మేడే పండుగ నిర్వహించారు.కార్మిక విభాగం అధ్యక్షులు చింతమల్ల సైదులు జెండా ఆవిష్కరణ చేశారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అభిమల్ల ఉపేందర్ ,కోశాధికారి మద్దెల సతీష్, ఆ సంఘం నాయకులు గుంజ వేణు, అంజయ్య, చింతమల్ల సైదులు, మట్టయ్య, వీరస్వామి, అభిమల్ల ఉపేందర్, నన్నెపంగా వీరయ్య, శ్రీను, గురవయ్య, నవీన్, సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని మాట్లాడే యంత్రం గా తయారుచేసిన పెట్టుబడి దారి విధానంపై తిరుగుబాటు చేద్దాం

**ఏఐటీయూసీరాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు**



కోదాడ టౌన్ మే 1( ప్రజా జ్యోతి): కార్మికులను మాట్లాడే యంత్రంగా దిగజార్చిన పెట్టుబడి దారులపై మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావుఅన్నారు.బుధవారం కోదాడ ఏఐటియుసి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 138 వ మేడే వేడుకల్లో ఆయన మాట్లాడారు.1886లో చికాగో నగరంలో 8 గంటల పని విధానంపై సాగిన పోరులో సాధించుకున్న విజయాలను గుర్తు చేశారు.8 గంటల పని కోసం 8 గంటల విశ్రాంతి కోసం 8 గంటల తనకోసం ఒప్పందం జరిగింది దానికి భిన్నంగా 12 గంటలు పని విధానాన్ని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొని వస్తుందని దానికి వ్యతిరేకంగా మరిన్ని సమరశీల పోరాటాల ద్వారానే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.కాగా మండల పట్టణ వ్యాప్తంగా 60 జెండా దిమ్మె లు ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు షేక్ లతీఫ్ సిపిఐ సీనియర్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, ఎల్ రాజశేఖర్, పాపా నాయక్, కొండలు, నాగార్జున ,శ్రీనివాస్, మాధవరావు, జి. శ్రీనివాస్ ,రాఘవులు, వెంకన్న, నాగరాజు, ఎస్కే జానీ, ఎస్కె నయీమ్ ఖాన్, తిరపయ్య వెంకటేష్ నరసింహారావు, ఎస్ కే సైదా కుమార్, దన్ంజయ తదితరులు పాల్గొన్నారు.

## పేదల బతుకుల్లో వెలుగులు నింపిది బిఆర్ఎస్

**మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్**

పెన్ పహాడ్ ప్రతినిధి మే 1(ప్రజా జ్యోతి): బారాస అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల బతుకులలో వెలుగులు నింపామని గ్రామాల అభివృద్ధి జరిగిందని పెన్ పహాడ్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చీదెళ్ళ, చెట్ల ముకుందాపురం, తంగేళ్లగుడెం, గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇస్లావత్ రామచంద్రనాయక్ ఎంపీపీ నెమ్మది బిక్షంతో కలిసి ఇరువురు మాట్లాడుతూ నల్లగొండ లోక్ సభ బారాస అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రం ఏర్పాటు కొరకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేసిన చరిత్ర భారత రాష్ట్ర సమితికి ఉన్నదని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై బారాస పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకి రామ్ రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు ప రెడ్డి సీతారాం రెడ్డి, బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు, కుక్కడపు నరేష్, మామిడి వెంకటయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, సతీష్, కొండ జానకి రాములు ,తూముల ఇంద్రసేనారావు, బొల్లం నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,సొంటి శ్రీను, కాకునూరి నాగరాజు,పొదిల నాగార్జున, వై మురళి ,మామిడి నాగయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించండి

# లోకసభ ఎన్నికల్లో వామపక్ష లౌకిక శక్తులను గెలిపించండి



భువనగిరి,మే 1 (ప్రజాజ్యోతి): ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ,బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికులు హక్కుల పై దాడి పెరిగింది.44 కేంద్ర చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసింది.4 లేబర్ కోడ్ లను తీసుకు వచ్చింది.వీటివల్ల దేశస్వా తంత్ర్యనికి ముందు తరువాత కాలంలో కార్మికులు పోరాడి సాధించ్చుకున్న హక్కులు కాలరాశారు.అసంఘటీ తరంగంలో పనిచేసే భవన నిర్మాణ కార్మికులు ప్రయివేట్ ట్రాన్స్పోర్ట్ హమాలీలతో,పాటు బీడీ, చేనేత,సంక్షేమం కోసం ఉన్న అనేక స్కీమ్లు బీమా పథకాలు రద్దు చేసింది.138 సంవత్స రాల క్రితం అమెరికా చికాగో నగరంలో కార్మికుల లెక్క లేకుండా 12 గంటల పని విధానాన్ని,తీసుకొచ్చారు . ఆ సమయంలో కార్మికులు పెట్టుబడుదారులపై తిరగబడి చికాగో నగరంలో వేలాది మంది కార్మికులు,ప్రాణాలు వదిలిన సందర్భంగా చీర గుడ్డను చీల్చి రక్తంలో తడిపి కార్మికుల ఇదే ఎర్రజెండాలు తెలిపారు.

ఆ పోరాట ఫలితమే ఈనాడు కార్మికులు,ఎనిమిది గంటలు పని దినాలు చేస్తున్నారు. కావున కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి వస్తే కచ్చితంగా కార్మికుల చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటల పని విధానాన్ని తీసుకొస్తారు.కాబట్టి మన హక్కులను కాపాడుకోవాలంటే ఈ ఎన్నికలలో కార్మికులు ఏకమై పార్లమెంటులో కార్మికుల హక్కుల కోసం, మాట్లాడే ఎర్రజెండా అభ్యర్థిని ఎండి జాంగిర్ ను పార్లమెంట్ సుత్తి కూడా నక్షత్రం పై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. భువనగిరి పట్టణంలో మేడే సందర్భంగా 10 వార్డులలో సీపీఎం జెండాలు ఎగుర వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కార్యవర్గ సభ్యులు,గద్దె నరసింహ,గంధ మాతయ్య,వనం రాజు,బందెల ఎల్లయ్య, దండుగిరి,కల్లూరు నాగమణి,చింతల శివ వల్లాస్ అంజయ్య చింతల సత్య నారాయణ,కొత్త లక్ష్మయ్య శేషగిరిరావు లద్దియరాజ,బూస కృష్ణ దండు పద్మారావు దండు యాదగిరి ఆడెపు గిరి దండు బాలమణి నీలం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పయనీర్ హైబ్రిడ్ వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో కోర్టేవా అగ్రి సైన్స్ ఆధ్వర్యంలో రైతులకు పయనీర్ హైబ్రిడ్ 27 పి37 వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పయనీర్ కంపెనీ టిఎస్ ఎం.రవ ళి మాట్లాడుతూ ఎకరానికి 6 కిలోల విత్తనాలు వాడుకొని సాగులో మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చు అని పయనీర్ 27 పి 37 వాతావరణంలో పరిస్థితులను తట్టుకొని పొడవాటు గొలుసులు ప్రతి ఒక్క గింజ కూడా పాలు పోసుకొని తాలు లేకుండా ప్రకాశవంతమైన దాన్యం వస్తుంది అన్నారు. పయనీర్ వరిని ముసినది నీరు అయినా బోరుబావుల కింద ఆయన సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎండి ఆర్ మహేష్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కరివిరాలలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా 'మేడే' వేడుకలు

**కార్మికులు హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలి**

**గ్రామశాఖ అధ్యక్షులు ఎస్ కే నాగుల్ మీరా**

నడిగూడెం, మే,01, ప్రజా జ్యోతి: మండలం లోని కరివిరాల గ్రామం లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.భవన నిర్మాణ, ఇతర,కార్మికుల సంఘం (సి ఐ టి యు) ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె నాగుల్ మీరా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్మికులకు విముక్తి పొందిన రోజే మే డే అని, మే డే స్ఫూర్తితో కార్మికులు హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఎంతోమంది రక్తాన్ని చిందించి పని విధానంలో మార్పులు తీసుకొచ్చి కార్మికులకు అండగా ఉన్నారని కొనియాడారు.. ఈ కార్య క్రమంలో గ్రామశాఖ కార్యదర్శి ఎస్.కె. నాభి, ఉపాధ్యక్షషులు గంజి వెంకన్న, రసూలు,లాలు,,మస్తాన్, మీరా,భద్రయ్య, కిష్ణ, నాగేశ్వరావు. సర్దార్,ఉపేద్రర్,జాని,సతీష్ రెడ్డి, పుల్లమ్మ,షరీష్ ఉపేందర్ ,వంశీ, కామంచి ఉపేందర్, ప్రసాద్, సన్నీ, సర్దార్, వెంకటేష్ ,సమీర్, నక్క చంద్రం, మీరా ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేశము ఒక వృక్షమైతే, దేశాన్ని నడిపిస్తున్న కార్మికులు వేర్ల వంటి వాళ్ళు

**సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కె యాకుబ్**

గరిడేపల్లి మే 01(ప్రజా జ్యోతి): దేశము ఒక వృక్షమైతే,దేశాన్ని నడిపిస్తున్న కార్మికులు వేర్ల వంటి వాళ్లని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కె యాకుబ్ అన్నారు.బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్ లో మేడే సందర్భంగా ఏర్పాటుచేసిన జెండావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టజీవులు ఎవరు తమ స్వేదాన్ని ధారపోసి దేశాలను నడిపిస్తున్న కార్మికులని వారే లేకుంటే ఏ దేశ అభివృద్ధి అయినా



శూన్యమన్నారు.ప్రపంచ వ్యాప్తంగా కార్మిక దినోత్సవాన్ని మే 1వ తేదీన జరుపుకుంటారని,ఈ రోజు ముఖ్యఉద్దేశం అన్ని రకాల పనులు చేసేవారికి అందరితో సమానమైన పని గంటలు పనికి తగ్గ వేతనం కావాలని చేసిన పోరాట ఫలితమన్నారు 8 గంటల పని,8 గంటల విశ్రాంతి,8 గంటల రీక్రియషన్ అనే వాటిని సాధించుకోవడానికి పనులు మానేసి నిరసన తెలుపుతూ కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మేము మనుషులమే మా శ్రమకు పరిమితులు కావాలని వాటిని సాధించుకున్న రోజు అని అన్నారు. అలాంటి కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆరో పించారు.కార్మిక సంఘాలు పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక లోకానికి ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికులంతా హక్కుల కోసం పోరాడాలన్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల శ్రేయస్సు కోసం ఖర్చు చేయాలని,పనులు లేక వలస వెళుతున్న కార్మికులను ఆదుకోని,కొత్త చట్టాలు రద్దుచేసి పాత చట్టం 1996 ని అమలు చేయాలని కోరారు.రాబోయే రోజుల్లో కార్మికుల రాజ్యస్థాపన చేసి నవసమాజ నిర్మాణం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జంజనం కోటేశ్వరావు,యానాల సోమయ్య,వంగూరు ఉపేందర్, ఎస్కే సైదా హుస్సేన్,దోసపాటి భిక్షం,పటాన్ మహబూబలి, గోపగాని సత్యం, భిక్షం, సైదులు,నర్సిరెడ్డి,రాజు,ఎం ఉమా,పద్మ మామిడి గోపి, చారి,మల్ల వెంకన్న,బోల్లిపల్లి శ్రీనివాస్,బిక్షం,కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

నాంపల్లి, మే ,01(ప్రజాజ్యోతి): మండలంలోని పెద్దాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బక్క సామెలు జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల పార్టీ కార్యదర్శి సుదనబోయిన రమేష్ హాజరై మాట్లాడుతూ కార్మిక సోదరులకు కార్మిక దినోత్సవం శు భాకాంక్షలు తెలుపుతూ.. కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు అని, అన్ని రంగాల్లో కార్మికులు ఎనలేని సేవలను అందిస్తున్నారని, ఎన్నో సేవలను అందిస్తున్న కార్మికులందరికీ వందనాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య, బికేఎంయు మండల ఉపాధ్యక్షుడు బుషిపాక యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కడారి శంకర్, కార్యదర్శి మేకల రమేష్, ఉప కార్యదర్శి నేరల్ల సుదర్శన్, కోశాధికారి మేకల లక్ష్మీనారాయణ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కోరే అంజయ్య, కడారి వెంకటయ్య, మేకల యాదయ్య, పులిజాల శంకరయ్య, కడారి నరసింహ, మెగావాత్ శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్



మఠంపల్లి మే 01 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ చౌటపల్లి మఠంపల్లి పెదవీడు గ్రామపంచాయతీ ఒక్క పోలీస్ స్టేషన్లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లలో త్రాగునీరు కల్పించడం, వికలాంగులకు సౌకర్యాలు కల్పించడంలో ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట ఎంపీడీవో జానకి రాములు, ఎంపీ ఆంజనేయులు, సెక్రటరీలు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలను ఎండగట్టే అందుకే ఎర్రజెండా

అనంతగిరి మే1(ప్రజా జ్యోతి): అవినీతి అక్రమాలను ఎండగట్టే అందుకే ఎర్రజెండా ఎగిరిందని పార్టీ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మేడే సందర్భంగా అనంతగిరి, శాంతినగర్ గ్రామాల్లో ఎర్రజెండాను ఎగరవేసి మాట్లాడారు. బానిస బతుకుల నుండి దొరల పాలన నుండి విముక్తి పొందిన రోజునే మేడేగా జరుపుకుంటున్నామని అన్నారు.దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండ కట్టేందుకు ఏర్పాటుచేసిన పార్టీ ప్రజల కోసం అనునిత్యం పోరాడుతున్న జండా ఎర్రజెండా అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మిక సంఘాలు కర్షక సంఘాలు యూనియన్ సంఘాలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హక్కుల కోసం కార్మికులు పోరాటాల కదం తొక్కాలి....!




### మేడే ఉత్సవాల్లో జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, మే 01, ( ప్రజా జ్యోతి ): కార్మికుల హక్కులను నిర్వీరం చేసే చట్టాలు రద్దు చేసేంతవరకు కార్మికులు బలమైన పోరాటాలు చేయాలని అఖిల భారత రైతు సంఘం జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా రంగంలో పనిచేసే వేలాది మంది కార్మికులు భారీగా తరలివచ్చారు పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 18 గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు ఆనాడు కార్మికులు ఐక్యంగా ఉండి ప్రాణ త్యాగాలు చేసి పోరాటాల ద్వారా ఎనిమిది గంటల పని విధానాన్ని తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కానీ మోడీ ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు కార్మిక చట్టంలో మార్పు తీసుకొస్తున్నారని దానిని కార్మికులు వ్యతిరేకించి బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 8 గంటల పని విధానానికి బదులు 12 గంటలు పని విధానం అమలు చేసేందుకు మోడీ ప్రభకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు కార్మికులు భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టాలని కోరారు. రైతు ఉద్యమాలతోనే రైతు వ్యవసాయ చట్టాలు వెనక్కి పోయాయని అదేవిధంగా కార్మికులు పోరాట బాట పట్టాలని కోరారు. పేదవాడి పై ధరల భారం మోపి జీవనం కష్టంగా మార్చిన మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. సంక్షేమ పథకాలు కార్మికులకు అందే వరకు ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, భావండ్ల పాండు, పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలే బోయిన వరలక్ష్మి, ఎండి అంజద్, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, పిలుట్ల సైదులు, ఊర్మిళ, రొంది శ్రీను , గుణగంటి రామచంద్ర లింగమయ్య, నంద్యాల వేణుదర్ రెడ్డి, కోడి రెకమల్లయ్య, బి ఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య

పెద్దవూర మే 1 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య మాట్లాడుతూ అమెరికాలో చికాగో నగరంలో కార్మికులు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేస్తుంటా ఉంటే అక్కడున్న ప్రభుత్వం భూస్వాములు పెత్తందారులు వాళ్లపైన మరి తూటాల వర్షం కురిపించి వాళు చనిపోయిన వారి రక్తంలో తడిసినటువంటి వారి చినిగిన చొక్కాలే ఎర్రజెండాలుగా మారాయి అందుకే అప్పటినుండి పని గంటల విధానాన్ని అమలుపరిచారు అందుకే ప్రపంచవ్యాప్తంగా మేడే పర్వదినాన్ని జరుపుకుంటారు ప్రపంచ కార్మికులారా ఏకంకండి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ఎరుపులోన మెరుపుంది పోరాడే శక్తి ఉంది పోవాలి దోపిడీ రాజ్యం రావాలి కష్ట జీవుల రాజ్యం అనే నినాదాలతో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి సిఐటి జెండాను ఎగరవేసి మీరే కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు దోరేపల్లి మల్లయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్,మండల అధ్యక్ష కార్యదర్శులు మంగారెడ్డి, ఊర ప్రభాకరు, డివైఎఫ్ఐ మండల కన్వీనర్ టీ.రామకృష్ణ, మండల నాయకులు బాబురావు,కృష్ణ,శ్రీను వెంకటయ్య, సైదులు,ఎలక్ట్రిసిటీ బాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం ఏర్పాటు

దేవరకొండ, మే01( ప్రజా జ్యోతి ) దేవరకొండ పట్టణంలో బుధవారం రోజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత శ్రీదేవి రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్నర్ సమావేశాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇది పార్లమెంట్ ఎన్నికలు దేశానికి సంబంధించిన ఎన్నికలు. ఎందుకంటే ఇప్పటివరకు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికలలో మీకు ఇష్టమైన నాయకుడిని ఎన్నుకుంటారు. కానీ జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశానికి సంబంధించిన ఎన్నిక దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నిక కాబట్టి మళ్లి నరేంద్ర మోడీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరు కోరుతున్నారు..

గల్లి నుంచి ఢిల్లీ దాకా ప్రతి ఒక్కరి మనసులో నరేంద్ర మోడీ గుర్తుండిపోయారు 600 సంవత్సరాల నుంచి అయోధ్య రాముడికి అయోధ్యలో ఇల్లు లేకుండా ఉంటే ఈరోజు అదే ఇంటిని కట్టించి పెద్ద రామాలయం నిర్మాణం చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిండు

తెలంగాణ కాంగ్రెస్ లో అందరు ముఖ్యమంత్రి అభ్యర్థులే ప్రజలను మోసం చేసి ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటిగా అమలు చేయలే కావున నల్లగొండ వారసత్వ రాజకీయాలు బొంద పెట్టాలని ప్రజలను కోరారు కాబట్టి ఈ హామీలు అమలు కావాలంటే నల్లగొండ అభ్యర్థి శ్రీ శానంపూడి సైదిరెడ్డి బిజెపి కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్, బూత్అధ్యక్షులు చిత్రం ఉదయ్, కార్నర్ సమావేశ ఇంచార్జ్ రెడ్డి శంకర్, బూత్ కోఆర్డినేటర్ జల్దా భాస్కర్, బి ఎల్ టు జింకల రవికుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ ,గీతా రాణి, సహదేవులు ,ఈడం రవి, గంజి హరి, తదితరులు పాల్గొన్నారు






## గాంధీజీ స్టేట్ ర్యాంకర్స్‌ను అభినందించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నాంపల్లి, మే ,01(ప్రజాజ్యోతి):తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్టేట్ మొదటి ర్యాంక్, స్టేట్ రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శాలువాలు కప్పి, మెమొంటోళ్లను అందించి ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో 10/10 జిపిఎ మార్కులతో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన నేతల్ల మనోజ్,9.8/10 జిపిఎ మార్కులతో స్టేట్ రెండవ ర్యాంక్ సాధించిన అబ్బనబోయిన అక్షిత మరియు 9.7/10 జిపిఏ సాధించిన నారెడ్డి భరత్ రెడ్డి, భువనగిరి మణికంఠ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతూ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా స్టేట్ ర్యాంకులు సాధించడం మునుగోడు నియోజకవర్గానికి గర్వకారణమని, ఈ విద్యార్థులందరూ భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా తయారై వారు చదివిన పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. నాంపల్లి మండల కేంద్రంలో పాఠశాల స్థాపించిన మూడు సంవత్సరాల్లోనే ఉత్తమ ఫలితాలు తీసుకువచ్చిన గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను,ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ బంధనాదం సురేష్, చెరుపల్లి రామయ్య, ఏ ఎస్ ఎన్ మూర్తి, దోటి వెంకన్న, అనంత చంద్రశేఖర్, నల్లగంటి మల్లేష్, గందూరి జనార్ధన్, బోడ విజయ్, తదితరులు పాల్గొన్నారు.


